# విదేశాంగ మంత్రి పాలెస్టీన్ పర్యటన (జనవరి 17, 2016)

జనవరి 12, 2016

విదేశాంగ మంత్రి శ్రీమతి సుష్మా స్వరాజ్, MEA లోని కార్యదర్శి (తూర్పు) మరియు ఇతర అధికారులతో సహా, 17 జనవరి 2016 న స్టేట్ ఆఫ్ పాలెస్టీన్ సందర్శించనున్నారు. పశ్చిమ ఆసియా ప్రాంతములో ఇది EAM కు మొదటి పర్యటన కాగా, ఆ ప్రాంతములో మొదటి గమ్యం పాలెస్టీన్ అవడం అనేది, ఆ ప్రాంతములోని దేశములతో తమ సంబంధాలలో పాలెస్టీన్ కు భారత్ ఇస్తున్న ప్రాముఖ్యతను అది ప్రతిబింబిస్తుంది. పాలెస్టీన్ కు భారత రాష్ట్రపతి అక్టోబర్ 2015 లో చేసిన అధికార పర్యటన తరువాత ఇప్పటి ఈ పర్యటన జరుగుతున్నది.

తన పర్యటనలో, EAM పాలెస్టీన్ నేతలతో సమావేశమయ్యి భారత్-పాలెస్టీన్ ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షిస్తారు. సాంప్రదాయికంగా భారత్ స్టేట్ ఆఫ్ పాలెస్టీన్ తో దగ్గరి సంబంధాలు కలిగివుంది మరియు సామర్ధ్య నిర్మాణం మరియు మానవ వనరుల అభివృద్ధి చర్యలలో పాలెస్టీన్ తో ఉత్సాహంగా పాలుపంచుకొంటున్నది. ఈ పర్యటన పాలెస్టీన్ కు భారత్ ఇస్తున్న నిరంతర రాజనైతిక, దౌత్య మరియు అభివృద్ధిపరమైన మద్దతు ను పునర్నిర్ధారిస్తుంది. రామల్ల లో పాలెస్టీన్ డిజిటల్ లెర్నింగ్ & ఇన్నొవేషన్ సెంటర్ ను కూడా EAM ప్రారంభిస్తారు. ఈ పర్యటన పాలెస్టీన్ తో రాజనైతిక స్థాయిలో మనకున్న పరస్పర అవగాహన గాఢం చేయటం తో పాటు ద్వైపాక్షిక బంధాన్ని కూడా బలోపేతం చేస్తుంది.

న్యూ ఢిల్లీ
జనవరి 12, 2016